యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక్ష పర్యవేక్షణ చేయాలి

-మూడు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

యూరియా నిల్వలు, సరఫరాలో మరింత పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో సరిపడా యూరియా అందేలా అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సూచించారు. శనివారం ఆయన ఫోన్‌లో సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు. మండలాల వారీగా ప్రతి రోజు యూరియా పంపిణీపై నివేదిక అందజేయాలన్నారు. ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా విజిలెన్స్ మానిటరింగ్ కఠినంగా చేపట్టాలని ఆదేశించారు. యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఎండుగంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

మునిపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మునిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద ఇద్దరువ్యక్తులను అరెస్టుచేసి వారివద్ద నుంచి ఎండుగంజాయిని స్వాధీనంచేసుకున్నట్టు ఎస్సై రాజేష్‌నాయక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం హైదరాబాదులోని బదన్‌పేటకాలనీకిచెందిన మందుగల మారుతి, కల్వకుర్తికిచెందిన మందుగుల అఖిల్‌తేజలు టిఎస్ 07కెజి9474నెంబరుగల యాక్టివా రైడర్‌పై గంజాయితరలిస్తున్నట్టు సమాచారంతో మునిపల్లిమండలం కంకోల్‌టోల్‌ప్లాజా శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేపట్టామన్నారు. జహీరాబాదునుంచి హైదరాబాదువైపు వస్తున్న యాక్టివాను తనిఖీచేయగా వారివద్ద 500 గ్రాముల గంజాయి లభ్యమైందన్నారు. గంజాయితోబాటు యాక్టివా రైడరును, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనంచేసుకుని వారిని విచారించగా బీదర్‌లోని ఇరానిగల్లీలో గుర్తుతెలిచని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్టు వారు తెలిపారన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని వారిని రిమాండుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు. ఎస్సై జగదీష్, ఎఎస్సై బక్కన్న,కానిస్టేబుళ్లు ఆనందం, సంతోష్‌లను సిఐ సుమన్‌కుమార్ అభినందించారు.

దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మంత్రికి వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

దుబ్బాక, ఆగస్టు 23, ప్రభాతవార్త:

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ, దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధి పనుల మంజూరు గురించి వినతి పత్రాన్ని కూడవెల్లి రామలింగేశ్వరస్వామి దేవస్థానకమిటీ చైర్మన్ ఉషయ్యగారి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోలిపేట ప్రసాద్‌రెడ్డిలు కలిసి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి తూర్పు ఈశాన్యంలో కూడవెల్లివాగు ఉన్నది, దానికి సేఫ్టీవాల్ నిర్మాణం, పరిసరాల ప్రాంతంలో గుంతలలో మట్టి నింపడం గురించి, భక్తులకు స్నానఘట్టాలు ఏర్పాట్లుచేయాలని తెలిపారు. ఇక్కడి ప్రాంతంలో నివసించే ప్రజలు కాశీ మాదిరిగా కూడవెల్లివాగులో అస్థికలు కలుపడానికి వస్తారు. అందువలన శ్రీస్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు దానివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. కూడవెల్లివాగు, పెద్దవాగు, చిన్నవాగు కలిసే సంగమ ప్రాంతంలో ఒక రింగుబావి నిర్మాణం అవసరం ఉన్నది. దూర ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా గదులు ఏర్పాట్లు చేయాలి. శ్రీస్వామివారి ముందుగల నందికేశ్వరుని విగ్రహం నుండి రోడ్డు వరకు లెవలింగ్ ఏర్పాట్లు, దేవాలయాలలో ఫ్లోరింగ్ ఏర్పాట్లు, ఐమాక్సు లైట్లు ఏర్పాట్లు, అదనంగా నిరంతర విద్యుత్తు గురించి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్వతీరామలింగేశ్వరస్వామి, రాధారుక్మిణీసమేత వేణుగోపాలస్వామి దేవాలయం లోపల భక్తుల సౌకర్యార్థం రేకులకప్పు నిర్మాణం చేయాలని కోరారు. అక్బర్‌పేట భూంపల్లి కమాన్ నుండి కూడవెల్లి దేవస్థానం టెంపుల్ వరకు రోడ్డు ప్రక్కన సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి కోరారు. వివరించిన అంశాలకు మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, మున్సిపల్ అధ్యక్షులు నర్మెట ఎసురెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్, నరేందర్, ఐరేని సాయితేజగౌడ్, కీసరి శ్రీనివాస్, వెంగళరావు, భూపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌కు కాంగ్రెస్ నాయకుల స్వాగతం



హుగ్గెల్లి వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహకు స్వాగతంపలుకుతున్న కాంగ్రెస్‌నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

నియోజకవర్గం ఝరాసంగం మండలం పరిధిలోని బర్దీపూర్‌లోని దత్తగిరి ఆశ్రమంలో కొలువున్న శనైశ్చరుడిని శనివారం అమావాస్య (పోలాల అమావాస్య)ను పురస్కరించుకుని దర్శించుకునేందుకు శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ రాజనర్సింహ వెళుతుండటంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారి పక్కనేగల మహేంద్ర పేరడైజ్ హోటల్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఝరాసంగం, జహీరాబాద్ మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు హన్మంతరావుపాటిల్, పి.నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌పాటిల్, బర్దీపూర్ గ్రామ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, మొగుడంపల్లి మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు ప్రియాంకగుండారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు బి.గోపాల్, నాయకులు కిరణ్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్ రాథోడ్, ఉదయ్‌శంకర్‌పాటిల్, నల్ల ప్రతాప్‌రెడ్డి, మల్లికార్జున్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని కేసులను పూర్తి చేయాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సాయి రమాదేవి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా కలెక్టర్ హైమావతి, సిపి డాక్టర్ అనురాధ, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూషన్ న్యాయవాదులు, పోలీసు అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెలలో నిర్వహించే లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో వేగంపెంచి రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కారంలో ముందుండేలా న్యాయ, పోలీసు అధికారులు పని చేయాలని ఆదేశించారు. అందరూ కలిసి సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరగా పరష్కారం అయ్యేలా పనిచేయాలని ఆదేశించారు. అంతకుముందు గజ్వేల్‌లో కొత్తగా నిర్మిస్తున్న కోర్టు కాంప్లెక్స్ పనులు, కొండపాకమండలం దుద్దెడగ్రామంలో జిల్లాకోర్టు కాంప్లెక్స్ కేటాయించిన స్థలం, దుబ్బాక కోర్టుకాంప్లెక్స్‌పై చర్చించారు. అలాగే జిల్లాలో సివిల్, క్రిమినల్ కేసుల పెండింగ్‌పై చర్చించారు.

నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీవిద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి లలితాకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే, లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చని తెలిపారు. పట్టణ సిఐ రమేష్ మాట్లాడుతూ- విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్‌రావు, మహిళా శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తాం

-రూ.15 కోట్లతో ఎల్లమ్మచెరువు సుందరీకరణ పనులు
-మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌లో పర్యటిస్తున్న మంత్రి ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

భవిష్యత్‌లో టూరిజం హబ్‌గా హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరేణుకాఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ కప్పు గుట్ట, హరిత హోటల్ తీసుకురావడంతో పాటు చెరువులను అన్నిరకాలుగా అభివృద్ధి చేసి వాటర్ బోట్స్ తెస్తామన్నారు. అనంతరం ఆలయ ఈవో కిషన్‌రావు ఇతర అధికారులతో కలిసి ఆలయ ఆవరణలో పెండింగ్ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ ఎల్లమ్మచెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడుతూ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. చారిత్రాత్మక ఎల్లమ్మ గుడి, ఎల్లమ్మ చెరువుకు సంబంధించి అభివృద్ధి నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో మార్పు తీసుకొచ్చేలా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రూ.15కోట్లతో ఎల్లమ్మచెరువు ఆధునీకరణ, సుందరీకరణ, అభివృద్ధిచేయడం జరుగుతుందన్నారు. ఎల్లమ్మచెరువుకు కాకతీయుల కాలం నాటి చరిత్ర ఉందని గుర్తు చేశారు. పట్టణ ఆసుపత్రిపనులు వేగవంతంగా జరుగుతున్నాయని పూర్తికాగానే పిజి కాలేజీ వస్తుందన్నారు. రోడ్డు డివైడర్‌మధ్య సెంట్రల్‌లైటింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైతాంగానికి వెన్నెముకలా ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేస్తామని, కాలువల భూసేకరణకు రైతులు సహకరించాలన్నారు. ఆయనవెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎంపిపి చైర్మన్ కందితిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ బంక చందు, ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, నాయకులు వెన్న రాజు, అక్కు శ్రీనివాస్, రాజు, సరోజన, సది కిష్ణాస్వామి, కేశవనేని రమేష్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-విధులు నిర్లక్ష్యంచేస్తే కఠినచర్యలు
-జిల్లా కలెక్టర్ హైమావతి

చింతమడక పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి
సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. హాజరు, ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు. చింతమడక పిహెచ్‌సి డాక్టర్‌కు డెప్యూటేషన్ ఇవ్వకూడదని రెగ్యులర్ డాక్టర్‌ను ఆసుపత్రిలో ఉంచాలని అన్నిడెప్యూటేషన్‌లు రద్దుచేయాలని డిఎంఅండ్‌హెచ్ ను ఫోన్‌లో అదేశించారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని, సర్కారు అన్నిసౌకర్యాలు కల్పించడంతోపాటు డాక్టర్లను, సిబ్బందిని నియమించిందన్నారు.

ఈవిఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోదాంను జిల్లా కలెక్టర్ కె.హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారిపరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్‌బుక్ చెక్‌చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టూ సిసి కెమెరాలు, 24గంటలు పోలీసు బందోబస్తు ఉండాల న్నారు. రెవెన్యూ అధికారులు తరచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆమె వెంట కలెక్టరేట్ ఎవో అబ్దుల్ రెహమాన్ తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

-అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:

జిల్లాలో ఖరీఫ్ వడ్ల కొనుగోలు సాఫీగా జరగడం కోసం సమగ్ర యాక్షన్‌ప్లాన్ సిద్ధంచేయాలని జిల్లాఅదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో పౌరసరఫరాలశాఖ, పిడి డిఆర్‌డిఓ, సహకారశాఖ, జిల్లా మార్కెటింగ్‌శాఖ, రెవిన్యూ, వ్యవసాయశాఖ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, పలువిభాగాల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు తమవడ్లను సులభంగా అమ్ముకునేలా సదుపాయాలుకల్పించాలని, తూకం యంత్రాలు, గోడౌన్లు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు ప్రతి మండలంలోని పంటసాగు పరిస్థితులు, పంటల వృద్ధి దశలు, అంచనా దిగుబడులపై స్పష్టమైన నివేదికను తయారు చేయాలని సూచించారు. రైతుల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వాస్తవిక అంచనాలు మాత్రమే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు ప్రతి రైస్‌మిల్లును క్రమం తప్పకుండా సందర్శించాలని స్పష్టంచేశారు. కస్టమ్‌మిల్లింగ్‌రైస్ (సిఎంఆర్)ను గడువులోగా పూర్తిచేయకపోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం 2025 సెప్టెంబర్ 12వ తేదీ లోపు కస్టమ్‌మిల్లింగ్‌రైస్ మొత్తం పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, పౌరసరఫరాలశాఖ అధికారిణి బాలసరోజ, పిడి డిఆర్‌డిఓ జ్యోతి, జిల్లా వ్యవసాయశాఖ నుండి శ్రీదేవి జిల్లా మార్కెటింగ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

-హాజరైన ఎంపి రఘునందన్‌రావు, శాస్త్రవేత్త డాక్టర్ రామచంద్రరావు

అంతరిక్ష పితామహుడు విక్రమ్‌సారాభాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వర్గల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్‌లో శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు, ఆర్‌డిఓ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రామచంద్రరావులు హాజరుకాగా నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్లను తిలకించారు. మొదటగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉపన్యాసాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో మన దేశం ప్రగతి గురించి చక్కగా వివరించారు. భారత ప్రభుత్వము అంతరిక్ష పరిశోధనలో శాస్త్రవేత్తలకు సహాయపడుతున్నందుకు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో గొప్ప ఆశయంతో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 లోపు మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో విద్యార్థుల పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

బెజ్జంకి, ఆగస్టు 23, ప్రభాతవార్త:

అనారోగ్య కారణంతో మహిళా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని తోటపల్లిగ్రామంలో చోటుచేసుకుంది. రేవోజు లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యసమస్యలతో బాధపడుతుందని చికిత్స నిమిత్తం పలు ఆసుపత్రులకు వెళ్లినా ఆరోగ్యం నయంకాకపోవడంతో మనస్తాపానికి గురై బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు, బాధిత కుటుంబీకులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ బోయిని సొజన్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి మరో ఇరువురికి గాయాలు

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసి బస్ డిపో రోడ్డులో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో అజయ్(28) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో బాధితుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అజయ్ చికిత్స పొందుతూ మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలుకాగా మెరుగైనచికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. హుస్నాబాద్ మండలపరిధిలోని మడదగ్రామానికి చెందిన అజయ్‌గా గుర్తించారు. అజయ్ హుస్నాబాద్‌లోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో పనిచేసేవారని స్నేహితులద్వారా తెలిసింది. ఈమేరకు హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబానికి న్యాయంచేయాలని రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు కలగచేసుకొని రాస్తారోకో విరమింపచేశారు.

పేకాటస్థావరంపై దాడి ఐదుగురు అరెస్ట్

-రూ.78,927 నగదు,05 సెల్ ఫోన్లు స్వాధీనం

అరెస్టు అయిన పేకాటరాయుళ్లు

కొల్చారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏనుగండ్ల గ్రామ పరిధిలోని కమ్మరి దత్తాత్రి పొలంలో కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడినిర్వహించారు. ఈదాడిలో పేకాట ఆడుతున్న శేరి సంగమేష్, ఆకుల నరేష్, అజ్జిగాల గోపాల్, కాటికే మహేందర్, అల్లే రమేష్‌లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసి వారి వద్ద నుండి రూ.78,927నగదు,05 సెల్ ఫోన్లు స్వాధీనంచేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

కొండాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన కొత్తగొల్ల రాములు (50) శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో గాజుల గూడెం గుంతపల్లి గ్రామ శివారులో టిప్పర్ బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. మృతుడు తన పొలానికి వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా ఎదురుగా అతివేగంతో టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆమె తెలిపారు. మృతుని కుమారుడు కొత్తగొల్ల మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల దాడి

-రూ.29,375, 5 మొబైల్‌ఫోన్లు, 4మోటర్ సైకిళ్లు స్వాధీనం

పేకాటలో పట్టుబడిన వ్యక్తులు

దుబ్బాక, ఆగస్టు 23, ప్రభాతవార్త:

అక్బర్‌పేట భూంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నగరం గ్రామశివారులో కొంత మంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారన్న సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, భూంపల్లి పోలీసులు వెళ్లి రైడ్‌చేసి ఐదుగురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు పారిపోయారు. అదుపులోకి తీసుకున్న వారి నుండి రూ.29,375, 5 మొబైల్‌ఫోన్లు, 4 మోటార్‌సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. భూంపల్లి పోలీసులు శనివారం కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. సందర్భంగా సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్‌హౌస్‌లలో, ఇళ్ళల్లోపేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం, ఏ ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447లకు సమాచారం అందించాలని, సమాచారం అందించినవారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఆరోగ్యమిత్రలకు త్వరలోనే డిఈఓ కేడర్

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తును కలిసిన ఆరోగ్యమిత్రలు

చిక్కడపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త: ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు త్వరలోనే డిఈఓ కేడర్‌ను కల్పించడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు హామీ ఇచ్చారు. శనివారం ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి. యాదయ్య నేతృత్వంలో ప్రతినిధి బృందం చోంగ్తును కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా క్యాడర్, ఇతర సమస్యల అన్నింటిని క్లుప్తంగా వివరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌లో స్కిల్స్ ఎంప్లాయిస్ ఉన్నారని, ఇప్పటివరకు అన్యాయం జరిగింది వాస్తవం అని, ఈ విషయంలో త్వరలోనే ఆర్థిక శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి త్వరలోనే త్వరలోనే డి ఈ ఓ కేడర్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, హనుమకొండ అధ్యక్షులు రవీందర్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజ్, ఖమ్మం జిల్లా సభ్యులు కిషోర్, పెద్దపెల్లి జిల్లా నుండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విఎస్టీ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

డ్రంక్ డ్రైవ్‌లో భాగంగా తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, అదనపు డీసీపీ రాములు, ఏసీపీ మోహన్‌కుమార్, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: వీఎస్టీ రాంనగర్ అజామాబాద్ వెళ్లేదారిలో బయోలాజికల్ ఈ లిమిటెడ్ క్రాస్‌రోడ్స్ వద్ద శనివారం ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురిపై కేసు నమోదు చేశారు. చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వీరేశం నేతృత్వంలో జరిగిన ఈ డ్రైవ్ కార్యక్రమంలో ప్రత్యేకంగా సెంట్రల్ ఈస్ట్రన్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు, అడిషనల్ డీసీపీ రాములు, సెంట్రల్ జోన్ ఏసీపీ మోహన్‌కుమార్‌లు పాల్గొని తనిఖీలు నిర్వహించి కేసులు వేశారు. నగర సీపీ, జాయింట్ సీపీల ఆదేశాల మేరకు ఎప్పుడైనా ఎక్కడైన డ్రంకన్ డ్రైవ్ 24బై7లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

విగ్రహాలను తెచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటలక్ష్మి

చెట్టుకొమ్మల మధ్య ఇరుక్కున్న గణపతి విగ్రహాన్ని తరలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ముషీరాబాద్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త: వినాయకచవితి పండుగ సందర్భంగా విగ్రహాలను మండపాలకు తెచ్చే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటలక్ష్మి సూచించారు. శనివారం ట్యాంక్‌బండ్ వద్ద గణపతి విగ్రహం చెట్టు కొమ్మల మధ్య ఇరుక్కుపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ట్రాఫిక్ పోలీసులు దగ్గర ఉండి, విగ్రహాన్ని జాగ్రత్తగా తరలించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విగ్రహాలు తీసుకువచ్చే ముందు రోడ్లపై పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలని, ఎంత ఎత్తు వరకు ఆ రోడ్లలో సురక్షితంగా తీసుకురాగలమో, లేదో ముందే చూసుకుని తీసుకురావాలని సూచించారు. విగ్రహాలు అత్యంత భారీ ఎత్తు ఉండటం వల్ల మెట్రో బ్రిడ్జ్, స్టీల్ బ్రిడ్జ్, చెట్లు, కరెంట్ వైర్లు వంటివి అడ్డు వచ్చి విగ్రహాలను రోడ్డు మధ్యలో ఆపేయవలసిన పరిస్థితి ఏర్పడుతోందని, ఇటువంటి పరిస్థితుల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని అన్నారు.

అమిత్‌షా కేరళలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త: కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇండియా కూటమి నుంచి ఉప రాష్ట్రపతిగా నిలబెట్టిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డిపై కేరళలో చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజకీయ లబ్ది కోసం విజ్ఞత రహితంగా సుదర్శన్‌రెడ్డిని ఉద్దేశించి ఆయన నక్సల్ అనుకూలుడు, నక్సలిజానికి మద్దతుదారు అంటూ వ్యాఖ్యలు చేయటం తెలంగాణ న్యాయవాదులుగా ఖండిస్తున్నామన్నారు. కోర్టు తీర్పును, తీర్పునిచ్చిన న్యాయమూర్తిని వ్యక్తిగతంగా నిందించటం, ఆరోపణలు చేయటం కోర్టు ధిక్కారం కిందకే వస్తుందనే కనీస విజ్ఞతి లేకుండా కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి మాట్లాడటం విచారకరమన్నారు. తక్షణమే అమిత్‌షా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షం న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను అవమానించినట్లే అవుతుందని అన్నారు.

సమావేశానికి హాజరుకావల్సిందిగా కేంద్రమంత్రికి ఆహ్వానం

కిషన్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న గణేష్ మండప నిర్వాహకులు

హైదరాబాద్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, అంబర్‌పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకుల సమావేశంకు హాజరుకావల్సిందిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను సమితి నాయకులు అందచేశారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు అశోక్ ఫంక్షన్‌హాల్, గోల్నాకలో నిర్వహించే గణేష్ మండప నిర్వాహకుల సమావేశంకు కేంద్రమంత్రితో పాటు అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ కార్పోరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్‌లను కలసి ఆహ్వాన పత్రిక అందచేసినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్‌పేట్ నియోజకవర్గ కన్వీనర్ అచ్చిని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు పి.గోవర్ధన్‌రెడ్డి, ఎస్.వెంకటస్వామిగౌడ్, ఎస్.నర్సింగ్‌రావు, వెంకటేష్‌దయాళ్, మైలారామ్, రాజు మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు.

మనిషికి సృజనాత్మకతనుపెంచే సందేశాత్మక నవల బంగారుతీగ : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : దేశంలో నానాటికీ పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వ్యాపారం, వినియోగం, ముఖ్యంగా యువత బానిసై జీవిత వినాశనం, ఎన్నో అవాంఛనీయ సంఘటనలకు దారితీస్తున్న విషయం నిత్యం జరుగుతున్న తరుణంలో వీటినుండి కాపాడడంలో మనుషులకు అవగాహన కల్పించి సృజనాత్మకతను పెంచే సందేశాత్మకం ఈ బంగారుతీగ నవల అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి అన్నారు. ఈ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా దారులను ఎండగడుతూ వారికివి సిరుపపంట పండిస్తున్న బంగారుతీగంటూ రచయిత వీరపూర్ణచందర్‌రావు అద్భుతంగా రచించారని ప్రశంసించారు. రచయితల సాహిత్యం వల్లనే సమాజంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంఘిక స్థితిగతులు తరతరాలకు తెలుస్తాయన్నారు. కమలాకృష్ణ కళాకౌముది ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణ క్యాంపు కార్యాలయంలో డా. బి.జయరాములు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న

బంగారుతీగ నవలను ఆవిష్కరిస్తున్న రమణాచారి, పూర్ణచందర్‌రావు, జయరాములు, శోభాపేరిందేవి తదితర అతిథులు

రమణాచారి ఆత్మీయ అతిథులు పొత్తూరి సుబ్బారావు, పొత్తూరి జయలక్ష్మి, డా. గురజాడ శోభాపేరిందేవి, రఘుశ్రీ, డా. జి.శోభ, వీర ఉదయశ్రీ తదితరులతో కలిసి వందపేజీల బంగారుతీగ నవలను ఆవిష్కరించి పూర్ణ చంద ర్‌రావును శుభాభినందనలు తెలిపారు. అనంతరం డా. గురజాడ శోభాపేరిందేవి నిర్వహణలో పలువురు ప్రముఖ వర్ధమాన కవుల కవిగాయక సమ్మేళనం ఆసక్తికరంగా ఆకట్టుకుంది.

మానవ మనస్తత్వాలు సామాజిక సమస్యలే నా రచనలకు ఇతివృత్తాలు

- కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సయ్యద్ సలీం

రవీంద్రభారతి, ఆగస్టు 23 ప్రభాతవార్త : సమాజం, మనుషుల స్వభావాలు, విభిన్న మనస్తత్వాలు, కనుమరుగౌతున్న మానవ విలువలు, సామాజిక సమస్యలు, ఇమిడివున్న సంఘర్షణలు నా కవిత్వానికి, కథలకు, నవలకు ఇతివృత్తాలని సుప్రసిద్ధ సాహితీవేత్త, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, సుప్రసిద్ధ తెలుగుకవి సయ్యద్ సలీం వెల్లడించారు. కేంద్ర సాహిత్య మంత్రిత్వశాఖ, కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, ప్రఖ్యాత సాహిత్యవేత్త డా. ఎస్.వి.సత్యనారాయణ అధ్యక్షతన రచయితతో ముఖాముఖి కార్యక్రమంలో సయ్యద్ సలీం తన జీవితం, సాహిత్యంపై ప్రసంగించారు. నా జీవితంలో ఆకలి, అవమానాలు నేర్పిన గుణపాఠాలే నా సాహితీ సృజనకు పునాదులు, చేసిన చాలా పోరాటాలే నన్నీస్థితికి చేర్చాయన్నారు. కవిత్వంతో మొదలైన సాహితీ ప్రస్థానం తర్వాత కథలు, నవలలతో విస్తరించిందని చెప్పారు. ఇప్పటివరకు 3 కవితా, 12 కథా సంపుటాలు, 37 నవలలు వెలువరించానని తెలిపారు. ఆంగ్లం, హిందీ, కన్నడ, తమిళం, మళయాళం, మరాఠీ, ఒరియా భాషల్లోకి 69 పుస్తకాలు అనువాదాలు అయ్యాయని చెప్పారు. కార్పొరేట్ విద్యావ్యవస్థ, ఆస్పతులు, మెర్సీ కిల్లింగ్, చెంచుల జీవితాలు, ఎరుకల బతుకులు, ముస్లిం స్త్రీల వ్యథలు, శారీరక వైకల్యంతో బాధపడే వ్యక్తుల మనోవేదిన, దేశవిభజన వంటి విశిష్ట విభిన్న కథాంశాలతో నవలలు వ్రాసానని పేర్కొన్నారు. నా సాహితీ ప్రయాణం వీటితో ఆగిపోలేదు ఇంకా సాగిపోతూనే ఉందని జీవిత, సాహిత్య ప్రస్థానాన్ని వివరించారు. కొందరు సభికులు అడిగిన ప్రశ్నలకు సముచితరీతిన సమాధానాలుచ్చి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్వీ సత్యనారాయణతోపాటు ప్రొఫెసర్ సి.మృణాళిని, కరిమిండ్ల లావణ్య, డా. నాళేశ్వరం శంకరం, డా. ఎస్.రఘు తదితర సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

రచయితతో ముఖాముఖిలో మాట్లాడుతున్న సయ్యద్ సలీం, ఎస్వీ సత్యనారాయణ

ప్రమాదాల నివారణ కోసం కేబుళ్లను తొలగిస్తున్నాం

- విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ సిజిఎం పాండ్యా నాయక్

నార్సింగి, ఆగస్టు 23 ప్రభాతవార్త : విద్యుత్ స్థంభాలకు ఇస్టానుసారంగా వేస్తున్న కేబుల్ వైర్లు, ఇంటర్‌నెట్ వైర్ల కారణంగా తరుచూ కరెంటు షాక్‌లు వచ్చి విలువైన మనుషుల ప్రాణాలు పోతున్నాయని, దీని నివారణ కోసమే కేబుల్, ఇంటర్‌నెట్ వైర్లను తొలగిస్తున్నామని విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ సీజీఎం పాండ్యా నాయక్ పేర్కొన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి, అల్కాపూర్ టౌన్‌షిప్ కాలనీల్లో విద్యుత్ శాఖ ఇంచార్జి ఎస్.ఇ సైబర్‌సిటీ రాంబాబు, ఇబ్రహీంభాగ్ డిఇ రమేష్‌చంద్ర, ఎడిఇ అంబేద్కర్, ఏఈ సంతోష్‌లు పర్యటించి, తమ సిబ్బంది చేత కేబుల్ వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా పాండ్యా నాయక్ మాట్లాడుతూ విద్యుత్ స్థంభాలు ఉన్నది కేవలం విద్యుత్ వైర్ల కోసమని, ఇతర కేబుళ్లను వేయడం మానుకోవాలని సూచించారు. ఈ కేబుళ్ల కారణంగా ఇళ్లకు కరెంటు సరఫరా చేసే సర్వీసు వైర్లు వేసేందుకు మాలైన్‌మెన్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకటి, రెండు విద్యుత్ వైర్లు ఉంటే 30.నుంచి 50.వరకు కేబుల్ వైర్లు వేస్తున్నారని, దీనిలో ఏది విద్యుత్ వైరో, ఏది కేబల్ వైరో తెలియడం లేదన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో కరెంటు షాక్ కారణంగా ఐదారుగురు దుర్మరణం చెందడం బాధాకరమైన విషయమని, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరుగకుండా ఉండేందుకు కేబుల్ వైర్లు తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ వంశీ, సభ్యులు పి.అవినాష్, శ్రీనివాస్‌రెడ్డి, బాబురావ్, శ్రీధర్, రాజు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు చేపడుతున్న కేబల్ వైరింగ్ తొలగింపును వంశీ సమర్థించారు. విద్యుత్ అధికారుల స్పందన చాలా బాగుందని, ప్రజల కరెంటు సమస్య పట్ల వేగంగా స్పందిస్తున్నారని తెలిపారు.

మణికొండ మున్సిపల్ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో విద్యుత్ స్థంభాలకున్న కేబుల్ వైర్లను తొలగిస్తున్న దృశ్యం.

జలమండలిలో ఏకమైన కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు

ట్రేడ్ యూనియన్స్ జెఏసి అధ్యక్షుడిగా మొగుళ్ల రాజిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించేందుకు, కార్మికుల సేవలను సమర్థవంతంగా అందించేందుకు యాజమాన్యంతో సమన్వయంగా పనిచేయడానికి కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఐఎన్‌టియుసి గొడుగు కింద పనిచేయాలనీ నిర్ణయించామని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ ఉద్యోగ, కార్మికులు హెచ్ ఎండబ్లుఎస్ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ఐఎన్‌టియుసి బ్యానర్ కింద ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. నారాయణగూడలోని ఐఎన్.టి.యు.సి కార్యాలయంలో శనివారం జరిగిన కాంగ్రెస్ అనుబంధ జలమండలి కార్మిక సంఘాల సమావేశంలో శ్రామిక శక్తి సమిష్టి ప్రయత్నాలకు నాయకత్వం వహించడానికి హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా టి.పి.రాఘవేంద్రరాజ్, ఎ.శ్రావణ్ కుమార్, మొహమ్మద్ జహంగీర్, బి.దేవేందర్, చంద్రశేఖర్, సయ్యద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, ఎం.రాజా, బి.జైరాజ్, సురేష్ బాబు, కె.రామరాజు, బి.భూమయ్యలను ఎన్నుకున్నారు. ఐఎన్‌టియుసి నాయకత్వంలో అనుబంధ సంఘాలన్నీ ఐక్యత, పారదర్శకత, నిబద్ధతతో పనిచేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి గుర్తింపు సంఘమైన బిఆర్ఎస్ అనుబంధ బిఆర్‌టియు నేతల చేతకానితనం వల్ల ఓవర్ టైమ్ చేసిన కార్మికులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అదనంగా పనిచేసిన కార్మికులకు ఓవర్ టైమ్ (ఓటి) అలవెన్స్ చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దీనితోపాటు యాజమాన్యంతో పరిష్కారం కాని కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.

హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన మొగుళ్ల రాజిరెడ్డిను సన్మానిస్తున్న కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఐఎన్‌టియుసి నాయకులు

లోక్ అదాలత్‌లలో సత్వర న్యాయ పరిష్కారం : న్యాయవాది నరేందర్

హైదరాబాద్ ఆగస్టు 23 ప్రభాతవార్త: లోక్ అదాలత్‌లను సత్వర న్యాయ పరిష్కారానికి వినియోగించుకోవాలని ప్రముఖ న్యాయవాది నందిగామ నరేందర్ సూచించారు. ఇందులో భాగంగా సెప్లెంబరు 13న రాజీ మార్గమునా కేసులు పరిష్కరించుకొనుటకు జాతీయ లోక్ అదాలత్ జిల్లా, మండల స్థాయి కోర్ట్‌లో నిర్వహించబడుతుందన్నారు. లోక్ అదాలత్‌లలో న్యాయశాస్త్ర కోవిదులు, అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో స్నేహపూరిత వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా కేసులలో తుదిపరిష్కారం పొందే అవకాశం ఉంటుందని ప్రముఖ న్యాయవాది నందిగామ నరేందర్ అభిప్రాయపడ్డారు. సివిల్ మరియు పరిష్కారానికి ఆమోదయోగ్యమైన క్రిమినల్ కేసులు, వాహన ప్రమాద సంబంధిత కేసులు సెట్టిల్మెంట్ ద్వారా పరిష్కరించబడుతుందన్నారు. వ్యయ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలని, చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవాలని, తక్కువ వ్యవధిలో, ఖర్చులేకుండా కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని చెల్లించిన కోర్టు ఫీజులను తిరిగి వాపస్ పొందవచ్చన్నారు. భార్యభర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదాలు, మనోవర్తి, విడాకులు, అత్తింటి వారి ఆరళ్లు పిల్లల మనోవర్తి, అన్ని రకాల సివిల్ కేసులు, భూవివాదాలు, చట్టరీత్యా రాజీకీ అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ తదితర కేసులలో లోక్‌అదాలత్‌ల ద్వారా ఎలాంటి ఫీజులు, ఖర్చు లేకుండా శాశ్వతమైన, అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారాలను పొందేఅవకాశం ఉంటుందన్నారు. కోర్టులందు పెండింగులో ఉన్న కేసులలో ఇరుపక్షాలు, తమ కేసును లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించమని కోరినప్పుడు గాని, లేదా ఏ ఒక్క పార్టీ కోరినప్పుడు గానీ లేదా సదరు కేసు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించదగినదని, ఆయా కోర్టులు భావించినప్పుడు గాని, సదరు కేసులను సంబంధిత లోక్ అదాలత్‌లకు ఆయా కోర్టులు పంపవచ్చన్నారు. కోర్టువరకు కేసు వెళ్లని పక్షములో సదరు పార్టీల వారు తమ తగాదాను పరిష్కరించవలసినదిగా సంబంధిత జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని లేదా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థను గాని కోరవచ్చన్నారు. పలు మార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలన్నారు. న్యాయపరమైన శాంతి కోసం ప్రజా న్యాయ పీఠాన్ని వినియోగించుకోవాలన్నారు.

నందిగామ నరేందర్

కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవాలి : రుద్రకుమార్ యాదవ్

నార్సింగి, ఆగస్టు 23 ప్రభాతవార్త : అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికులందరూ తప్పకుండా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షులు జాజుల రుద్రకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాళీమందిర్ కార్మికుల అడ్డా వద్ద సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రుద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పతకాలకు దరఖాస్తు చేసుకొని, లబ్దిపొందాలని సూచించారు. దశాబ్దాల నుంచి భవన నిర్మాణాల్లో కార్మికులకుగా పని చేస్తున్నా ఇంకా చాలా మంది ఇన్సూరెన్స్ కార్డులు,లేబర్ కార్డులు పొందక పోవడం బాధాకరమైన విషయమన్నారు. ప్రతీ కార్మికుడికి లేబర్ ఇన్సూరెన్స్ చేయించేందుకు సిఐటియు కృషి చేస్తుందని, కార్మికులంతా స్థానికంగా ఉండే సిఐటియు నాయకులను కలిసి కార్డులు పొందాలన్నారు. నాలుగు లేబర్ కోర్టులను తొలగించాలని, ప్రభుత్వ సంక్షేమ పతకాలను ఎల్ఐసికి అప్పగించ కూడదని తెలిపారు. ఈ సందర్భగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆశోక్, కార్యదర్శిగా ఇంద్రప్ప, కోశాధికారిగా మధు, ఉపాధ్యక్షులుగా ఉసేనప్ప, వెంకటప్ప, సభ్యులుగా శేఖర్, సాయప్ప, నరేష్, మాణిక్యప్ప, లాలు, భఘవంతు, నాగప్ప తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి, సుభాష్, జగన్, సురేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని కాళీమందిర్ కార్మిక అడ్డాలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సిఐటియు నాయకుల దృశ్యం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు అన్ని స్థానాలకు పోటీ చేయాలి

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ స్థానాలు పోను మిగిలిన అన్ని స్థానాల్లో, బిసిలు, బిసి మహిళలు పోటీ చేయాలని బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిసి యువత బిసిల వెంట ఉండి ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొని అధికారంలోకి వచ్చిన తరువాత రకరకాల పేర్లతో ఆటకెక్కించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బిసి రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ఆఘమేఘాల మీద తీసుకువచ్చి అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌లపై ఎందుకు చిన్న చూపు చేస్తున్నదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలవచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ స్థానాలను వదిలివేసి అన్ని రాజకీయ పార్టీలు బిసిలను రాజ్యాధికారంలోకి రానియకుండా అడ్డుపడతాయన్న, విషయాన్ని బిసిలు గుర్తించాలని, ఇప్పటికైనా బిసిలంతా ఐక్యమై ఒక రాజకీయ శక్తిగా ఎదగాలని, ఇందుకు ఒక వేదికను నిర్మించాలని సూచించారు. ఈ సమావేశంలో బిసి నేతలు సంధ్యరాణి, కాశీనాథ్‌ముదిరాజ్, విజయ్‌మహేంద్ర, అరుణ్‌కుమార్, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాండుయాదవ్

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎముకల వైద్యంలో మార్పులు

చిక్కడపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త: వైద్యచరిత్రలో ఎముకలకు సంబంధించి నూతనంగా వచ్చిన చికిత్సల ద్వారా ప్రజలకు మేలు జరిగే విధంగా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు, డాక్టర్ వెంకటరమణ క్లీనిక్ వైద్యులు డాక్టర్ నాగులపల్లి శశికాంత్ అన్నారు. శనివారం ఆర్టిసిక్రాస్‌రోడ్స్ ఎముకల వైద్యం, శస్త్రచికిత్సకు సంబంధించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం రావడం మూలంగా వైద్యరంగంలో సమూలమార్పులు సంభవించాయని, ఇందులో భాగంగా తాను కేవలం ఆరు గంటల్లోనే కిష్టమైన తుంటి శస్త్రచికిత్సను అత్యాధునిక నైపుణ్యంతో తక్కువ సమయంలో చేయడం జరిగిందన్నారు. ఇలా జరగడం తెలుగురాష్ట్రాల్లో మొదటిసారి అని అన్నారు. శస్త్రచికిత్స అనంతరం చికిత్స చేయించుకున్న మహిళ నడవడం జరిగి

మునిసిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న పూర్తఇద్యార్థులు

సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సదాశివపేట లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని నూతనంగా వచ్చిన పురపాలక కమిషనర్ శివాజీ దర్శించుకున్నారు. 198384 పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆహ్వాన మేరకు ఆయన స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి మిత్ర బృందం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఆలయ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మునిసిపల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

మునిపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:
గత పది రోజుల నుండి ఎడ తెరపి లేకుండా కురసిన వర్షాలకు మునిపల్లి మండల పరిధిలోనీ గ్రామాలలో పత్తి, పెసర, మినుము, వంటలు పూర్తిగా దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు రూ. 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ మండల కార్యదర్శి ఎం గంగమ్మ డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో ఈ ఏడాది పంట బాగా దిగుబడి వస్తుందని భావించిన రైతులకు గత రెండు వారాల నుండి ఎడతెరపి లేకుండా కురిసిన భారీవర్షాల కారంగా అపారనష్టం జరిగిందన్నారు. పంటలన్ని ఎర్రబారి పోయాయన్నారు. పంటలపై పెట్టుకున్న రైతుల ఆశలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పత్తి, మిరప, పెసర రైతులకు ఎకరానికి రూ. 25,000చొప్పున నష్టపరి హారాన్ని చెల్లించాలని ఆమె రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్య క్రమంలో మల్లమ్మ, పూలమ్మ, మున్నిబాయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు చర్యలు

-తహసీల్దార్ మాలతి

చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:
ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు ఇళ్లు కూలిపోయాయి. ఈసందర్భంగా ధర్పల్లిలో కూలిపోయిన ఇళ్లను తహసీల్దార్ మాలతి శనివారం పరిశీలించారు. నివేదికలను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

గొల్లకుంట తాండకు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించండి

అల్లాదుర్గం, ఆగస్టు 23, ప్రభాతవార్త:
గ్రామీణ ఉపాధిహామి పథకంలో అన్ని గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్‌లను నియమించాలని కోరుతూ ఉపాధి హామి జిల్లా అధికారికి శనివారం జైపాల్ విన పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ మేజర్ పంచాయితీగా అల్లాదుర్గంలోని గొల్లకుంట తాండాను ప్రత్యేక పంచాయితీగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, గొల్లకుంట తాండకు ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని వినతి చేశారు.

అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు

ఆటలపోటీలను ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మెదక్‌లో శనివారం 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ఈక్రీడాపోటీల్లో పురు షుల వాలీబాల్‌లో 27, మహిళల త్రోబాల్‌లో 7జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పి మహేందర్ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నందుకు ఈషా ఫౌండేషన్ ని ప్రశంసించారు. ఈపోటీలలో పాల్గొనడానికివచ్చిన ఆటగాళ్ళను ఉత్తేజ పరిచారు. పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడా నికి ఉద్దేశించినదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శి నాగరాజు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం పాల్గొన్నారు.

నిజాయితీగా విధులు నిర్వహించాలి

-గంజాయిరహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందాం
-సిపి డాక్టర్ బి.అనురాధ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
నిజాయితీగా విధులు నిర్వహించాలని..క్రమ శిక్షణ తప్పితే చర్యలు తప్పవని సిపి డాక్టర్ బి.అనురాధ హెచ్చరించారు. సీసీ కార్యాలయంలో శనివారం పెండింగ్‌లో ఉన్ననకేసులపై పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చాలా ముఖ్యమని, కేసులలో శిక్షలశాతం పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘాపెంచి గంజాయిరహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామ న్నారు. స్టేషన్‌కువచ్చే ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించొద్ద న్నారు. వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా శాంతికమిటీ సమా వేశాలు నిర్వాహకులకమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. నేరాల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదారాబాద్ పరిశోధన సపోర్టు సెంటర్ సేవలు వినియోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ నేరస్తుల కోసం సమన్వయ పోర్టల్‌ను ఉపయోగించుకోవాలని దేశస్థాయిలో నేరస్తుల వివరాలు తెలుస్తాయన్నారు. పగలు, రాత్రి జరిగే దొంగతనాలపై పాత నేరస్తులపై నిఘా ఉంచి కేసులను చేధించాలన్నారు. సమావేశంలో పోలీసు అధికారులు సుభాష్‌చంద్రబోస్, రవీందర్‌రెడ్డి, నరసింహులు, సదా నందం, రవీందర్, కిరణ్, శ్రీధర్‌గౌడ్, వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, రవికుమార్, శ్రీధర్, మహేందర్‌రడెడ్డి, రాజు, లతీఫ్, ప్రవీణ్‌కుమార్, మురళి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వెంకటయ్య

జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
టెస్మా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎడుటెక్ ఎక్స్పో కార్యక్రమంలో పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలోని శ్రీమాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు మారెల్లి వెంకటయ్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను అందుకున్నారు. మారెల్లి వెంకటయ్యను శాలువాతో సత్కరించి అవార్డు ను అందించి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు మధు సూదన్, రాఘవేందర్‌రెడ్డి, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు హడావిడి

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:
ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వినాయకచవితి పండుగకు మరో నాలుగురోజులు మాత్రమే వ్యవధి ఉన్నది. ఈనెల 27న వినాయకచవితి పర్వదినం జరుపు కునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమవుతున్నారు. నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు గాను ఉత్సవ కమిటీలను గ్రామాల్లో మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలను ముందుగా అనుమ తులు తీసుకున్న తర్వాతే గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని స్థానిక పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. ఈ మేరకు పోలీస్ శాఖ అధ్వర్యంలో గ్రామాల్లో ఉత్సవ కమిటీలతో సమావేశాలను నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 500 రూపాయలు డిడి చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ప్రకటిస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని ఒకవైపు పోలీస్, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను ముందుగా పరిశీలిస్తారు. దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసే ప్రదేశము, నిమజ్జనం చేసే రోజు, నిమజ్జన ప్రదేశము తదితర వివరాలను దరఖాస్తులో సూచించాలి. పరిశీలన అనంతరం అనుమతిస్తూ క్యూఆర్ కోడ్ జారీచేస్తారు. ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి గ్రామంలో, మున్సి పాలిటీల పరిధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు భక్తులు సమాయత్తమవు తున్నారు. శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్స వాలు నిర్వహించుకోవాలని పోలీసులు సమావేశాలు నిర్వ హిస్తూ ప్రజలకు సూచిస్తున్నారు. అన్ని మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని శుక్రవారం జరిగిన అధికారుల సమావేశంలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. డిజెలను నిషేధించామని, భక్తి గీతాలు భజనలతో, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని ఎస్పి సూచించారు. నిర్ణయించిన సమయం ప్రకారం నిమజ్జనం చేయాలని పోలీసులు సూచిస్తు న్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేస్తున్నారు. నియమనిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని అంటున్నారు. వర్షాకాలం కావడంతో మండపాలను ఇనుప పైపులతో నిర్మించి ఇబ్బందులకు గురికావద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు కోరుతున్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు. ఈ క్రమంలోనే ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా ఒకవైపు పోలీస్ శాఖ, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు దృష్టిపెట్టారు.

-ముస్తాబవుతున్న మండపాలు

సంగారెడ్డిలో సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

మహాధర్నాను విజయవంతం చేయాలి

-మండల అధ్యక్షుడు చిలుకూరి వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
భద్రతలేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించే మహాధర్నాలో ప్రతి ఉపాధ్యాయుడు పాలుపంచుకొని విజయవంతం చేయాలని పిఆర్‌టియు జగదేవ్‌పూర్ మండల శాఖ అధ్యక్షుడు చిలుకూరి వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జగదేవ్‌పూర్ మండల వనరుల కేంద్రం వద్ద మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఎంఈఓ మాధవరెడ్డి ఆవిష్క రించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు పిఆర్‌టియు సంఘం తరపున జరుగుతున్నాయని, అందుకు ఈ మహా ధర్నా ఒక కీలక వేదిక అవుతుందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.నర్సింహారెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సైదులు, అనసూయ, శ్రీనివాసస్వామి, మాధవరెడ్డి, నరేందర్, సరోజ, మండల ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ఉపాధ్యాయులు ఎలియాస్‌రావు, రాజిరెడ్డి, కనకదుర్గ, వనజ, నరేష్, పృథ్వీ, సునీత, కెజిబివి ఎస్ఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

-టిఎస్‌యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్
-చలో హైదరాబాద్‌కు బయలుదేరిన యుఎస్‌పిసి నాయకులు

నర్సాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సిపిఎస్‌ను రద్దుచేసి పిఆర్‌సిని వెంటనే అమలుచేయాలని టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. శనివారం నర్సాపూర్‌లో యుఎస్‌పిసి నాయకుల ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ చలోహైదరాబాద్ కార్యక్రమానికి యుఎస్‌పిఎస్ నర్సాపూర్ డివిజన్ నాయకులు చలో హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. కార్యక్రమంలో యుఎస్‌పిసి నాయకులు రవి, కనకరాజు, శ్రీనివాస్, గంగాధర్, రమేష్ రాజు, అప్పలనాయుడు, శ్రీనివాస్, యోగి, రవిరాజ్, అవతారం, సూర్యారావు, లక్ష్మణరావు, సంతోష్, జగదీష్, యాదయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్‌కు విశేష స్పందన

-మెదక్ డిఎం సురేఖ

మెదక్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు విశేష స్పందన వచ్చిందని మెదక్ డిఎం సురేఖ శనివారం తెలిపారు. మెదక్ నుంచి బొడ్మెట్‌పల్లి దారిలో బస్సులు ఆపడంలేదని డిఎం దృష్టికి తీసుకొచ్చారు. అన్నిస్టాప్‌లవద్ద బస్సులు ఆపేలా చర్యలుతీసుకుంటామన్నారు. ఎలక్ట్రానిక్ డీలక్స్ బస్సులు టైంప్రకారంరావడం లేదని ఉదయం 4:30నిమిషాలకు తూప్రాన్‌నుండి మొదటిబస్సు నడపవల సిందిగా, రామాయంపేట నుంచి చిన్న శంకరంపేట వరకు బస్సు కావాలని కోరడం జరిగింది. ఉదయం తూప్రాన్ రూట్ లో నడిపే బస్సు కు ఆదరణ లేని కారణంగా రద్దు చేశామన్నారు. ఎలక్ట్రిక్ బస్సులు టైం ప్రకారం నడిపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వం సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలి

-తపస్ మెదక్ జిల్లా

కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న తపస్ సభ్యులు

మెదక్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మెదక్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సిపిఎస్ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, జిల్లాలోని అన్ని మండలాలలో తహసీల్దార్‌లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1నుంచి అమలు అవుతున్న సిపిఎస్ విధానాన్ని, నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఆగస్టు 23న సిపియస్ విధానంలోనే కొనసాగిస్తూ జీవో నంబర్ 28 ద్వారా కొనసాగించడం దారుణం అన్నారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రాజేశ్వర్, శ్రీధర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సురేందర్, నర్సింలు, బిక్షపతి, కృష్ణమూర్తి మండలబాధ్యులు సిద్దు, మహేష్, సత్యనారాయణ, తిరుపతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు విమర్శ

రామాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు విమ ర్శించారు. రామాయంపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతాంగం యూరియా కోసం గత వారంరోజుల నుంచి సహకారసంఘాల ఎదుట పడిగాపులుకాస్తుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తూ రైతన్నకు యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. దానికి నిరసనగా నిన్న రామాయంపేటలో బిజెపి ఆధ్వ ర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. మాపోరాటం వల్ల ఈరోజు దొంగలధర్మారం, రాలాపూర్ సొసైటీలకు ఒక్కొక్క లారీ చొప్పున ప్రభుత్వం సరఫరా చేయడం జరిగింది. రైతులపక్షాన పోరా టాలు చేస్తామని, ఎట్టిపరిస్థితుల్లో మండలంలోని అన్ని గ్రామాలకు రైతులకు అవసరంమేరకు యూరియా సరఫరా చేయాలని బిజెపి డిమాండ్‌చేస్తుంది. లేనిపక్షంలో రామాయంపేటను దిగ్బంధం చేస్తాం. ప్రభుత్వం దిగివచ్చి రైతన్న లకు యూరియా ఇచ్చేవరకు కూడా మాపోరాటదీక్ష రైతులపక్షాన ఉంటుందని రాగి రాములు అన్నారు.

మిర్జాపూర్ విద్యార్థులకు ఐడి కార్డులు

న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న 12మంది విద్యార్థులకు శనివారం కర్నాటకలోని బీదర్ పట్టణంలోని ద్వారక చిల్డ్రెన్స్ ఆసుపత్రి బాధ్యులు, డాక్టర్ సందీప్ గాదాల సహకారంతో ఐడి కార్డులు, బెల్టులను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు పంపిణి చేసిన ఆసుపత్రి బాధ్యులకు డాక్టర్ సందీప్ గాదాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించగా విద్యార్థులు, పోషకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

-మండప నిర్వహకుల అవగాహన సదస్సులో సిఐ

కొల్చారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొల్చారం మండల కేంద్రంలోని రానున్న వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు పోలీసులు ప్రత్యేకచర్యలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోహిద్దిన్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో శనివారం మండల కేంద్రమైన కొల్చారం పోలీస్ స్టేషన్లో లో మండల పరిధిలోని అన్ని గ్రామాల వినాయక మండపాల నిర్వాహకుల కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాలకు వద్ద కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతి తప్పనిసరిగా ఆన్లైన్ లింకు ద్వారా ముందుగానే పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద భద్రత కోసం ప్రతిరోజు ఒక కమిటీ సభ్యుడు రాత్రి సమయాల్లో తప్పనిసరిగా విధులు నిర్వహించాలన్నారు. వినాయక ఉత్సవాలను శాంతిభద్రత లతో సామరస్య వాతావరణంలో విజయవంతంగా జరుపుకునేలా ప్రతి కమిటీ కృషిచేయాలని సిఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోహిద్దీన్, పోలీసు సిబ్బంది, మండపాల నిర్వాహకులు, కొల్చారం గ్రామమైనార్టీలవారు ఉన్నారు.

మండపాల నిర్వాహకులు డిడిలు కట్టి విద్యుత్ వాడాలి

-ఎడిఈ నాగిరెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 23 ప్రభాతవార్త:
వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం ఆన్లైన్‌లో డిడిలుకట్టి కనెక్షన్ తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏడిఈ నాగిరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్ తీసుకోవాలని, నాణ్యమైన విద్యుత్‌తీగలు, పరికరాలు వాడాలని, మండపం వద్ద సంబంధిత అధికారి లేదా సిబ్బంది చరవాణి నంబర్ ఉంచుకోవాలని, మండపాలవద్ద కచ్చితమైన ప్రమాణాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.

సవరిస్తున్న ఓటర్ల జాబితా..

ఓటరు జాబితాను నమోదు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం ఇంకా పచ్చజెండా ఊపకపోయినా క్షేత్రస్థాయిలో మాత్రం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఓటర్ల జాబితాను సవరిస్తూ ఆన్‌లైన్ లో నమోదు చేయడంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు బిజిబిజీగా ఉన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడంతో అనేక చోట్ల ఓటర్ల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే వార్డులో ఉండేలా సవరణ చేపట్టారు. గతంలో భార్య ఒక వార్డులో ఓటు హక్కు కలిగి ఉంటే, భర్త ఇతర కుటుంబసభ్యులు మరో వార్డులో ఓటు వేసేవారు. ఇలాంటి పరిస్థితి గందరగోళానికి దారి తీస్తుందనే ఉద్దేశంతో కుటుంబసభ్యులంతా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

మార్పులు, చేర్పులు.. తొలగింపులు..
మండలంలో పాత గ్రామ పంచాయతీలు 29 ఉండగా కొత్తగా రెండు గ్రామాలను పంచాయతీలుగా మార్చగా మొత్తం 31 గ్రామపంచాయతీ లకు పెరిగాయి. మండలంలో మొత్తం వార్డులు 259 పాత వార్డులు ఉండగ ఇప్పుడు 264కి పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సంవత్సరం ఆరంభంలో ఓటర్ల నమోదు చేపట్టగా సంఖ్య పెరిగింది. ప్రస్తుతం మండలం మొత్తం ఓటర్ల సంఖ్య 31,565గా ఉంది. మరణించిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించడం, కొత్తవారి చేరికతో ఓటర్లజాబితా సవరణ అనివార్యమైంది. కాగా, ఓటర్ల జాబితాలను సవ రిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పనిభారం పెరిగిందని పంచాయతీ ఉద్యోగులు చెబుతున్నారు.

ఆన్‌లైన్‌నమోదు కొనసాగుతోంది: ఎంపిడివో దామోదర్
ఓటర్ల జాబితాల సవరణ, ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ కొనసాగు తోంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు సూచించిన విధంగా ప్రతి పంచాయతీ ఓటర్ల జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

రామలింగేశ్వర ఆలయంలో నవగ్రహాలకు పూజలు

న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
పొలాల అమావాస్యను పురస్కరించుకుని మండలకేంద్రమైన న్యాల్ కల్‌లోని శ్రీరామలింగేశ్వర ఆలయం ఆవరణలో కొలువున్న నవగ్రహాలకు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజాకార్యక్రమాలు సంతు స్వామి ఆధ్వర్యంలోనిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ము న్నూర్ అశోక్, పి.విఠల్‌రెడ్డి, ప్రభురెడ్డి, బక్కరెడ్డి, మహాలింగప్ప, సింగితం సిద్దన్న, ఆర్.నర్సింహారెడ్డి, బోడపల్లి బస్వరాజ్ పాల్గొన్నారు.

పాఠశాలలో గోడలే పాఠాలు చెప్తాయి

-ఓ గిరిజన యువకుని ముందడుగుతో ప్రభుత్వ పాఠశాలకు వైభవం
-ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలగా మారుద్దామనే లక్ష్యం



పాఠశాలలో గోడలే పాఠాలు చెప్పేవిధంగా వేయించిన పెయింట్

టేక్మాల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు పాఠశాలలకు దీటుగా మార్చలన్న ఉద్దేశ్యంతో ఎవరో వస్తారని ఏదో సాయం చేస్తారని ఎదురు చూడకుండా తానే చేస్తానని తనతోనే ఈసాయం అవుతుందని అడుగు ముందుకేశాడు ఒక గిరిజన యువ నాయకుడు రామావత్ సర్దార్. నీవెంట మేమున్నామంటూ స్నేహితులు, తోటి యువ నాయకులు చేదోడుగా నిలిచారు. వారి ఆలోచనను అభినందిస్తూ తాండా వాసులు ముందుకు వచ్చారు. మూడు పదుల వయస్సులోనే గ్రామ ప్రథమ పౌరుని (సర్పంచ్)గా ఎన్నికై తన గ్రామాన్ని ఐదేళ్ల పరిపాలనలో కోరి రూపాయల పనులతో అభివృద్ధిపథంలో పరుగులు పెట్టించి తండాకే వన్నెతెచ్చారు సర్దార్‌స్రవంతి. ఉత్తమ పంచాయతీగా అవార్డును జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. తండా మొత్తం కూరగాయల సాగు చేసి జిల్లాలో పేరొందారు. ఇక్కడ ఏది చేసిన ఓ హైలెట్ అని చెప్పాలి. టేక్మాల్ మండలంలో చంద్రుతండ ఎక్కడ అంటూ అడిగే స్థాయి వచ్చిందనే చెప్పాలి మరి. చంద్రుతండ పంచాయితీ

భ్రమరాంబమాతకు కుంకుమార్చన

కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సదాశివపేటలోని శ్రీభ్రమరాంబసమేత మల్లికార్జునస్వామి ఆలయంలో మహిళా భక్తులు శాస్త్రోక్తంగా ఘనంగా పూజలుచేశారు. మొదట పులిమామిడి వీరేశం దంపతులు కుటుంబ సభ్యులు కలిసి బసవరాజుస్వామి వేదమంత్రాలు పఠిస్తుండగా బొజ్జగణపయ్యకు మొదటిపూజలు చేసి మల్లికార్జునస్వామికి పంచామృతాలతో అభిషేకంచేశారు. తరువాత అమ్మవారి అష్టోత్తర శతనామావళి అంజన్న పఠిస్తుండగా మహిళాభక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి విశేషంగా కుంకుమతో అర్చనచేశారు. అర్చన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సతీమణులు అనురాధపృథ్విరాజ్, సావిత్రిసంగమేశ్వర్, అరుణవెంకట్రావు, సరళరజనీకాంత్, ఈశ్వరమ్మ శివయ్య, అనురాధశంకర్, మాధవిప్రమోద్, సంగీతశ్రీశైలం, ఎంపల్లి నిర్మలజగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. చీల మల్లన్న, జగదీశ్వర్, రాములు, మొదలగువారి భజన పాటలతో ప్రాంగణమంతా దద్దరిల్లిపోయింది. మంగళహారతి, తీర్థప్రసాదం అనంతరం భక్తులకు అన్నప్రసాదంవితరణచేశారు. కార్యక్రమం 1983-84 పదవతరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృంద పర్యవేక్షణలో జరిగింది.

బొడ్మట్‌పల్లి వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు

వీరభద్రుని పాటల సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

టేక్మాల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి, వీరభద్రాలయంలో శ్రావణమాస చివరివారాన్ని పురస్కరించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీభద్రకాళీ సమేత వీరభద్రులకు అర్చన అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బొడ్మట్‌పల్లిలో శ్రీభద్రకాళిసమేత వీరభద్రుడిపై రాసిన వీడియోపాటల సీడీని ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్. సీడీ నిర్మాతలు మహేష్ నర్సింలు (చిల్వర్)లను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందిస్తూ సన్మానం చేశారు. ఇందులో గ్రామస్థులు వినోద్, సంగమేశ్వర్‌రెడ్డి, రాందాస్, ఈశ్వరప్ప, ఆగమప్ప, శరణప్ప, శ్రీశైలం, ముద్దపురం వీరప్ప, నాగప్ప, గంగయ్య, సంగయ్య, శ్రావన్, నాగరాజు గౌడ్, కిష్టయ్య, బ్రహ్మయ్య, అంజయ్య, శ్రీనివాస్, యాదయ్య, పోచయ్య, నరేంధర్‌లతోపాటు తదితరులు ఉన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్ని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీలో తక్షణ ప్రవేశాలు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
హుస్నాబాద్ శాతవాహన విశ్వవిద్యాలయం గాంధీనగర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 26న తక్షణప్రవేశాలు సిఎస్ఈ, ఈసిఈ, సిఎస్‌సి, ఎఎల్‌కు తక్షణ ఆడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.తిరుపతిరెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11గంటలకు గాంధీనగర్ సమీపంలోగల ఇంజనీరింగ్ కళాశాల మొదటి అంతస్తులో హాజరుకావాలని సూచించారు. ఇప్పటివరకు ఎక్కడా ఆడ్మిషన్ తీసుకోని వారికి అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులు ఇంటర్ టిసితోసహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

సిపిఎస్ వద్దు-ఓపిఎస్ ముద్దు

-తహసీల్దార్‌కు టిపియుఎస్ వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న టిపియుఎస్ బాధ్యులు

మనూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శనివారం టిపియెఎస్ సంఘం నాయకులు తహసీల్దార్ విష్ణుసాగర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా టిపిఎఎస్ సంఘం నాయకులు రఘు మాట్లాడుతూ సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో పోరాటాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన సాగాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈవో రాధాకిషన్

చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:
ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభమైన బోధనా పద్ధతులు అవలంబించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలకేంద్రమైన చిన్నశంకరంపేటలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. ఉపాధ్యాయులు పుస్తక పరిజ్ఞానంతోపాటు ఆధునిక టెక్నాలజీకి తగ్గట్టుగా విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. తరగతిగదులలోకి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీచేశారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి కఠిన సబ్జెక్టులను తేలికగా అర్థమయ్యేలా బోధిస్తే విద్యార్థులు రాణిస్తారన్నారు. పాఠశాలలో ఉన్న భవితకేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నజీయ సుల్తానా, రోజాలు ఉన్నారు.

సింగూరు ప్రాజెక్టుకు తగ్గిన వరద

-ఎత్తిన 4 గేట్లు మూసివేత

పుల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు నుంచి 5గేట్లు ఎత్తి దిగువకు పంపుతున్న నీటిని 4గేట్లు మూసేసి 1గేటు ద్వారా నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 12957 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 9902 క్యూసెక్కులుగా శనివారం నమోదయింది. గత 10 రోజులుగా 5గేట్లు ఎత్తి దిగువకు పంపుతుండగా ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో కేవలం 11 నంబర్ క్రస్ట్‌గేటును 15మీటర్లు ఎత్తి నీటిని దిగువకు పంపుతున్నారు. గేటు ద్వారా 7085 క్యూసెక్కులు, జలవిద్యుత్ కేంద్రంలోని 2 యూనిట్ల ద్వారా 2277 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. హెచ్‌ఎండబ్ల్యుఎస్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు పంపుతుండగా 390 క్యూసెక్కులు ఆవిరి అయిపోతున్నాయి. ప్రాజెక్టు ఆనకట్టభద్రత సంస్థచేసిన సూచనమేరకు ప్రాజెక్టులో 16టిఎంసిల నీటిని నిల్వ చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 523.600 మీటర్లకు 29.917టిఎంసిలు. అయితే ప్రస్తుతం 520.590 మీటర్లకు 16.854టిఎంసిల నీటినిల్వలు ఉన్నాయి. వర్షాకాలం మరో నెలరోజులు ఉండటంతో వరద ప్రభావం వస్తే వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు పంపుతారు.

వచ్చే యాసంగికి జలాల విడుదల లేనట్లే...

సింగూరు ప్రాజెక్టు దృశ్యం

సింగూరు ప్రాజెక్టు అంతర్భాగంలో ఎడమ వైపు ఆనకట్ట కుంగిపోవడంతో నీటి నిల్వలు అంతంత మాత్రమే చేయనుండటంతో వచ్చే యాసంగి సీజన్‌కు సాగునీరు విడుదల చేసే అవకాశం లేకుండా పోనుందని తెలుస్తోంది. ఉమ్మడిమెదక్, నిజామాబాద్ జిల్లాల ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రాజెక్టు కుడి, ఎడమవైపుల మిషన్‌భగీరథ పథకం నీటిశుద్ధి కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టులోని నిల్వనీరు తాగునీటికి మాత్రమే సరిపోతుండటంతో సాగునీటిని వదిలే అవకాశాలు సన్నగిల్లినట్లు చెప్పవచ్చు. గత రెండు సీజన్లలో కాలువల ఆధునీకరణ పేరుతో చుక్కనీటిని సాగునీరుగా విడుదల చేయకపోగా పనులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మిగిలిపోయాయి.

బిఆర్ఎస్‌లోనే ఏటిగడ్డకిష్టాపూర్ మాజీసర్పంచ్

మాజీ మంత్రి హరీష్‌రావుతో మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాప్‌రెడ్డి ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు శనివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డితోకలిసి హైద్రాబాద్‌లోని హరీష్‌రావు నివాసంలో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల నాయకత్వంలో బిఆర్ఎస్‌పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. పార్టీ లక్ష్యాలను ముందుకు తీసుకుపోయే దిశగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషిచేస్తానని తెలిపారు.

భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

-మెదక్ ఆర్డీవో రమాదేవి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమాదేవి

చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:
భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని తర్వగా పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శనివారం మండలకేంద్రమైన చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో భూభారతిపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అన్నిదరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఉప తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ రాజు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్వాడీల గోబ్యాక్ సరికాదు

రామచంద్రాపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త:
రాజకీయ లబ్దికోసం పార్కింగ్ వద్ద జరిగిన చిన్న గొడవను బూచిగా చూపుతూ మార్వాడీలు గో బ్యాక్ అనడం సరికాదని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుల, శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం అన్నారు. మార్వాడీలను గో బ్యాక్ అనడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గొడవ జరిగిన సమయంలో తప్పు ఎవరిదో తెలుసుకోకుండా గో బ్యాక్ అంటే ఎలా అని, తప్పును గుర్తించి తప్పుచేసినవారు ఎవరైనా శిక్షించాలని సూచించారు. మార్వాడీలు తెలంగాణ రాష్ట్రాన్ని గౌరవిస్తూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తున్నారని గుర్తు చేశారు.

డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ కీలకం

-జెఎన్టియుహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు

ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు

చౌటకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:
డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ అత్యంత కీలకమని జెఎన్టియుహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో నెక్స్ట్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్‌ను రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు. సైబర్‌సెక్యూరిటీ పరిశోధన, నైపుణ్యా భివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు హబ్‌ను సద్వినియోగం చేసుకోవలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ గుగులోత్ నరసింహా మాట్లా డుతూ ఆధునిక సాంకేతిక పరిశోధనలో కళాశాల ముందుందని గుర్తు చేశారు. హబ్ ద్వారా విద్యార్థులు పరిశోధనలతో పాటు స్టార్టప్, నైపుణ్య ఆధారిత అవకాశాల్లో రాణిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సైబర్వాల్ నెట్ సహకారసంస్థ సిఈఓ ప్రసాద్ పాటేపు, వైస్‌ప్రిన్సిపాల్ రాఘు వేందర్‌రావు, హెచ్ఓడిలు రజనీస్ జోషి, శ్రీపాద్ శైలజ, శాలిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ఆదర్శపాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:
విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాణికుమారి అన్నారు. శనివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో కెప్టెన్, వైస్‌కెప్టెన్, క్రమశిక్షణ తదితరకమిటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం వారితో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి వారికి బ్యాడ్జీలను అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్, పట్టణ జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా నాయక్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఘనంగా పాలాల అమావాస్య వేడుకలు

-పోచమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి

గజ్వేల్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
పొలాల అమావాస్య సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని పోచమ్మ దేవాలయంలో భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారినిదర్శించుకున్నారు. పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, గజ్వేల్‌పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణలు మాట్లాడుతూ అమ్మదయతో రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, ఎర్రం ప్రకాష్, నేతి లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు అవసరం

-టిఎల్ఎం మేళాతో ఉపాధ్యాయులకు బోధన సులభతరం

-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ప్రదర్శనను సందర్శిస్తున్న బక్కి వెంకటయ్య దృశ్యం

దుబ్బాక, ఆగస్టు 23, ప్రభాతవార్త:
ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు చాలా అవసరం అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలపరిధిలో పరిషత్ ఉన్నతపాఠశాలలో (ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం) మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ (ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం) మేళా అనేది విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో బోధన అభ్యాసపద్ధతులను మెరుగుపరచడంకోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించిన బోధనావస్తువులను(టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్స్) పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో పిల్లల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను, పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చని ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి దోమకొండ అంజయ్యగౌడ్, మిరుదొడ్డి మండల విద్యాధికారి ప్రవీణ్‌బాబు, అక్బర్‌పేట భూంపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేందర్, చిట్టాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాలకిషన్, మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాపనిసురేష్, చాకలి రంజిత్, అనిల్, మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల, మండలపరిషత్ ప్రాథమికపాఠశాలల (ఎంపియుపిఎస్) ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాల్గోసారి ఎన్నికైన మంద పవన్

సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:
మేడ్చల్ జిల్లా గాజుల రామరాంలో ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన భారత కమ్యూనిస్ట పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాల్గోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్‌లు నూతన రాష్ట్ర సమితిలో నూతన రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాల్గోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతనానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి ముందుంటామన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

-200వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

గుమ్మడిదల, ఆగస్టు 23, ప్రభాతవార్త:
రిలే నిరాహార దీక్షలు యథావిధిగా 200వరోజుకు చేరాయి. గుమ్మడిదల మండలపరిధిలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ (ఎం ఎస్ డబ్ల్యూ) పూర్తిగా ఎత్తి వేయాలని నల్లవల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గత 200 రోజుల నుండి సల్లవల్లి గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డ్ విషయంలో భయాందోళనకు గురవుతూనే ఉన్నారు. పూర్తిసాయిలో డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తేనే తప్ప తమ బతుకులు బాగుపడవని లేదంటే ప్రశ్నార్థకంగా మారిపోతాయని భయాందోళనలో ఉన్నామని గ్రామస్థులు తెలిపారు. 200 రోజులుగా గ్రామాలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఇప్పటివరకు ఇలాంటి స్పష్టమైన హామీ రాలేదని అన్నారు. మా గ్రామ, సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తున్నందున సమస్య మాది అంటూ నల్లవల్లి గ్రామస్థులుగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ఏగ్రామప్రజలు, రాజకీయ నాయకులు మద్దతు ఇచ్చినా ఇవ్వకపోయినా తాము పోరాడి డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని గ్రామస్థులు తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తమ పోరాటం కొనసాగుతుందని గ్రామ సమీపం నుండి డంపింగ్ యార్డ్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని జెఎసి నాయకులు, గ్రామస్థులు, మహిళలు తెలిపారు.

ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టిపియుఎస్ నాయకులు

కొల్చారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:
సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింపచేయాలని కోరుతూ టిపియుఎస్ కొల్చారం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిపియుఎస్ కొల్చారం మండల అధ్యక్షులు సిద్దు, జిల్లా బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రతని కాలరాస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ సిపిఎస్ విధానం వలన గత ఇరవై సంవత్సరాలుగా అనేకమంది ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముప్పై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సేవలందించి ఉద్యోగులకి పెన్షన్ సౌకర్యం తీసివేసి సిపిఎస్ విధానాన్ని అమలుపరచడం చాలాబాధాకరం అన్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న సిపిఎస్ ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను కంటే తక్కువ పెన్షన్ వస్తుందని ఉద్యోగుల కష్టార్జితాన్ని షేర్ మార్కెట్ పాలుజేసి, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకి పెన్షన్ వసతి తీసేయడాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే పాతపెన్షన్ విధానాన్ని అమలు పరచాలనికోరారు. కార్యక్రమంలో రాజేశ్వర్, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలి

-ఎడిఎ దేవ్‌కుమార్

నానోయూరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిలిపిచెడ్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:
వ్యవసాయంలో నూతనంగా వస్తున్నటువంటి ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని అప్పుడే రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ అన్నారు. శనివారం సోమక్కపేటగ్రామంలో రైతులకు నానోయూరియా వాడకంపై అవగాహన కల్పించారు. నానోయూరియా ఆధునికసాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు. దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడంద్వారా పంటలుదిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా నేలకాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని, అదేవిధంగా సింప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40శాతం మాత్రమే పంటతీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిగతా ఎరువులు వృథాగాపోయే అవకాశం ఉంటుంది. ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానోయూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా రైతుకు అతితక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సంప్రదాయ యూరియా కంటే చాలాతక్కువ మోతాదులో అవసరం అవుతుంది. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్‌గౌడ్, ఎఈఓలు కృష్ణవేణి, అనిత, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, మధుయాదవ్, పాండ్యా, ప్రభు, నర్సింగ్, శంకరయ్య, లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.